నమస్తే తెలంగాణ
భద్రాద్రి కొత్తగూడెం
5 | ఖమ్మం, శనివారం 20 ఏప్రిల్ 2024 | BHADRADRI KOTHAGUDEM

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామా, వేదికపై మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు, మేయర్ నీరజ, నాయకులు కూరాకుల, పగడాల తదితరులు

ఖమ్మంలో బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

# కార్యకర్తలకు ఎల్లప్పుడూ.. అండగా ఉంటాం..

- ప్రజలకు వివరించి కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టండి
- రాష్ట్ర ప్రయోజనాల కోసం గొంతెత్తి పోరాడుతా
- బీఆర్ఎస్ ఖమ్మం ఎంపీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు
- నామా గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది : మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- మార్పును అందిపుచ్చుకోవాలి : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాతా మధు

ఖమ్మం, ఏప్రిల్ 19 : అధికారంలో లేమని అధైర్యప డొద్దు.. నేను ఎవరికీ భయపడను.. నన్ను మంచి మెజా ర్టీతో గెలిపించండి.. మీకు అన్నివిధాలా అండగా ఉంటా.. ఎంతటి కష్టాన్నైనా ఎదుర్కొంటానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంటరీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు పార్టీ కార్యకర్తలకు భరోసా కల్పించారు. ఖమ్మం నగరం లోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ పట్టణ అధ్యక్షుడు పగడాల నాగరాజు అధ్యక్షతన జరి గిన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో నామా మాట్లాడారు. మంచి మెజార్టీతో గెలిపించి, పార్ల మెంట్‌కు పంపిస్తే తెలంగాణ ప్రయోజనాల కోసం జిల్లా వాణిని గొంతెత్తి మరింత బలంగా వినిపిస్తానని అన్నారు. గతంలో మంచి మెజార్టీతో గెలిపించారని, ఏమిచ్చినా మీ రుణం తీర్చుకోలేనన్నారు. కార్యకర్తల కష్టం వల్లనే మాకీ పదవులు అన్నారు. ప్రతి ఓటరును ఇంటింటికి వెళ్లి కలిసి కేసీఆర్ పాలనలో జరిగిన అద్భుత ప్రగతిని వివరించి, ప్రజలతో మమేకం కావా లని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రతి వాగ్దానం వెనుక

సమావేశానికి భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు

మోసం దాగి ఉందని ప్రజలు గ్రహించారని, కసితో ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజలకు వాస్తవాలు చెప్పి, అబద్ధపు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎండ గట్టాలని పిలుపునిచ్చారు. ఎంపీగా పార్లమెంట్ సాక్షిగా తెలంగాణ ప్రయోజనాలు కోసం, ప్రాజెక్టులు, నిధులు, హక్కులు, రైతులు, బడుగు, బలహీనవర్గాల వారి కోసం మాట్లాడడం జరిగిందని చెప్పారు. అడ్డగోలుగా కృష్ణానది నీటి ఒప్పందాలు చేసుకోవడం వల్ల రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతిన్నాయని, నీటి సమస్యకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమన్నారు. తెలంగాణా ప్రయోజ నాలు కాపాడాలంటే బీఆర్ఎస్ ఎంపీలు గెలవాల్సిన అవసరం ఉందన్నారు.

## నామా గెలుపు చరిత్రలో నిలిచిపోతుంది : మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

నామా నాగేశ్వరరావును ఎంపీ అభ్యర్థిగా కేసీఆర్ నిర్ణయిచా రని, ఆయన విజయం కోసం ప్రతిఒక్కరు కష్టపడి పని చేయాలని ఆయన గెలుపు చరి త్రలో నిలిచిపోతుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కు మార్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు అభ్యర్థినే నిర్ణయిం చలేదన్నారు. జిల్లాకు చెందిన మంత్రులు గతంలో కుటుంబ పాలన గురించి బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేశారని, ఇప్పుడేమో వారి కుటుంబసభ్యులకు ఎంపీ సీటు కోసం పైరవీలు చేస్తున్నారన్నారు. కేసీ ఆర్ కుటుంబం మొత్తం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని, తెలం గాణ అభివృద్ధిలో పాటుపడిన చరిత్ర వారికి ఉందని, మరి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చే కుటుంబసభ్యుల పాత్ర తెలంగాణ ఉద్య మంలో గాని అభివృద్ధిలో గానీ ఏమిటి..? అని ప్రశ్నించారు. పార్ల మెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎనిమిది ఎంపీ స్థానాలు గెలిచే అవ కాశం ఉందని, అందులో ఖమ్మం ఒకటన్నారు.

## మార్పును అందిపుచ్చుకోవాలి : బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాంగ్రెస్ అమలుచేయడం లేదని, ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చిందన్నారు. జిల్లా ప్రజలు మళ్లీ కేసీఆర్ వైపు, నాయకుల వైపు చూస్తున్నారని, మార్పును అందిపు చ్చుకోవాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూ దన్ పిలుపునిచ్చారు. మండల, డివిజన్లో ఉన్న నాయకులు మనం చేసిన అభివృద్ధిని గ్రామగ్రామాల్లో తెలియజేయాలన్నారు. కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం ఎందుకు అమలుచే యడం లేదో ప్రశ్నించాలన్నారు.

## పువ్వాడ అజయ్ పుట్టిన రోజు వేడుకలు

మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పుట్టినరోజు సందర్భంగా కార్యకర్తలు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను పువ్వాడ అజయ్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ నామా, ఎమ్మెల్సీ తాతా మధు శాలువా కప్పి సత్కరించి పువ్వాడకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, తాళ్లూరి జీవన్, వీరూనాయక్, మెంతుల శ్రీశైలం, బొమ్మెర రామ్మూర్తి, దోకుపర్తి సుబ్బారావు, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, మక్బూల్, కర్నాటి కృష్ణ, వివిధ డివి జన్ల కార్పొరేటర్లు, నాయకులు, రఘునాథపాలెం మండల నాయ కులు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# నియమావళిని పక్కాగా అమలు చేయాలి

## ఎన్నికల పరిశీలకుడు రామ్‌కుమార్ గోపాల్

మాట్లాడుతున్న ఎన్నికల పరిశీలకుడు రామ్‌కుమార్ గోపాల్

భద్రాచలం, ఏప్రిల్ 19 : ఎన్నికల నియమా వళిని పక్కాగా అమలు చేయడంతోపాటు అంత ర్రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు పకడ్బందీగా చేపట్టాలని ఎన్నికల పరి శీలకుడు రామ్‌కుమార్ గోపాల్ అన్నారు. శుక్ర వారం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ప్రతీక్ జైన్, భద్రాచలం అసి స్టెంట్ రిటర్నింగ్ అధికారి దామోదర్‌రావు, ఏఎస్పీ పరితోశ్ పంకజ్, బోర్డర్ చెక్‌పోస్ట్, సర్వే బృందా లతో చేపట్టాల్సిన ప్రత్యేక చర్యలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రజలు రూ.50 వేలకు మించి నగదు, రూ.10 వేలకు మించి వస్తు సామ గ్రిని ఆధారాలు లేకుండా తీసుకెళ్లకూడదన్నారు. ఎంపీ అభ్యర్థులకు సంబంధించిన వ్యక్తులు, కార్యక ర్తలు ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలన్నా, సభలు, సమావేశాలు, వాహనం ఏర్పాటు చేయాలన్నా తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. బార్డర్ చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో సారపాక, చర్ల రోడ్డు, కూనవరం రోడ్డులో బోర్డర్ చెక్‌పోస్ట్‌లు, పినపాక నియోజకవర్గంలో మొరంపల్లి బంజర, ఏడూళ్ల బయ్యారం, గుండాల క్రాస్‌రోడ్డులో చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు ఏఈవో వివరించారు. అనం తరం సారపాక బోర్డర్ చెక్‌పోస్ట్‌ను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో నోడల్ అధికారి సయ్యద్ ఖుర్షీద్, పినపాక ఏఈవో విద్యాధరరావు, వేల్పుల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేబుల్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి

- మున్నేరు పాత వంతెనను పర్యాటకంగా తీర్చిదిద్దాలి
- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

ఖమ్మం, ఏప్రిల్ 19: ఖమ్మం మున్నేరు బ్రిడ్జిపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయా లని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగే శ్వరరావు ఆదేశించారు. అలాగే, పాత వంతెనను పర్యాటకంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఖమ్మం లోని మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తనను కలిసిన కేబుల్ బ్రిడ్జి నిర్మాణ సంస్థ ప్రతినిధులతో మంత్రి తుమ్మల సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ఖమ్మం మున్నేరు నదిపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి పనుల పురోగతి వివరాల గురించి అడిగి తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం రాకముందే మున్నేరు నదిపై వంతెన పనులు పూర్తి చేయాలని సూచించారు. నీటి నిల్వ కోసం ఇరిగేషన్ విభాగంతో సమన్వయం చేసుకోవాల న్నారు. చెక్‌డ్యాం నిర్మించడం వల్ల భూగర్భ జలాలు పెరుగుతామని అన్నారు. మున్నేరుపై వంతెన, చెక్‌డ్యాం నిర్మించడం వల్ల పర్యావరణం వృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే, మున్నే రుపై పాత బ్రిడ్జిని సుందరంగా తీర్చిదిద్ది పర్యాట కంగా అభివృద్ధి చేయాలని అన్నారు. అయితే, కేబుల్ బ్రిడ్జి నిర్మాణం, పాత వంతెన సుందరీకరణ తదితర అంశాలపై ట్రాఫిక్ పోలీసులను సంప్రదిం చాలని సూచించారు. వారి సూచనలు ప్రకారం ప్రజలకు, వాహనదారులకు అసౌకర్యం కలుగ కుండా ట్రాఫిక్‌ని నియంత్రించి పనులు చేయాలని సూచించారు. మున్నేరుకు ఇరువైపులా కొత్తగా నిర్మించనున్న రిటర్నింగ్ వాల్ నిర్మాణ సంస్థను సమన్వయ పర్చుకొని ముందుకెళ్లాలని అధికారు లకు సూచించారు.

కేబుల్ బ్రిడ్జి పనుల గురించి మంత్రికి వివరిస్తున్న సంస్థ ప్రతినిధులు


హెలికాప్టర్‌ను తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు

## కేంద్ర రక్షణ శాఖ మంత్రి హెలికాప్టర్ తనిఖీ

మామిళ్లగూడెం, ఏప్రిల్ 19: బీజేపీ అభ్యర్థి నామినేషన్, రోడ్‌షో కోసం ఖమ్మం వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ హెలికాప్టర్‌లో ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఖమ్మం పటేల్ స్టేడియంలో దిగిన ఆ హెలికాప్టర్‌ను శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కే.సత్యనారాయణ నేతృత్వంలోని అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

# వైభవోపేతంగా వేదాశీర్వచనం

ఫలాలు, పుష్పాలతో ప్రత్యేక పూజలు జరుపుతున్న అర్చకులు

భద్రాచలం, ఏప్రిల్ 19 : బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం భద్రా చలం సీతారామచంద్రస్వామివారి ఆలయంలోని బేడా మండపం వద్ద రామయ్య తండ్రికి వేద మంత్రోచ్చారణల మధ్య మహదాశీర్వచనం కార్య క్రమాన్ని వేద పండితులు సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. సీతారా ముల కల్యాణం తర్వాత కల్యాణ రాముడికి వేదపండితులు ఆశీర్వచనం ఇస్తారు. స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులకు సకల శుభాలు కల గాలని కోరుతూ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సదస్యం కార్యక్రమాన్ని చేప ట్టారు. తెలుగు రాష్ట్రాల నుంచి చతుర్వేద పండితులు, ద్రవిడ దివ్య ప్రబంధ పారాయణదారులు హాజరై రామయ్య తండ్రికి వేదాశీర్వచనం చేయడం ఆనవాయితీ. స్వామివారి కల్యాణ మూర్తులను బేడా మండపం వద్దకు తీసుకొచ్చి వివిధ రకాల పుష్పాలు, ఫలాలతో ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి స్వామివారికి తిరువీధి సేవ జరిపారు. కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎల్.రమాదేవి, ఆస్థాన స్థానాచార్యులు కేఈ స్థలశాయి, ఆలయ ప్రధానార్చకులు పొడిచేటి సీతారామానుజాచార్యులు, అమరవాది విజ యరాఘవన్, ఉప ప్రధానార్చకులు కోటి శ్రీమన్నారాయణాచార్యులు పాల్గొన్నారు.

# సార్లు.. సమయానికొచ్చారు..

## పలు పాఠశాలలను తనిఖీ చేసిన ఎంఈవోలు

## 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

స్కూల్‌ను తనిఖీ చేస్తున్న ఖమ్మం అర్బన్ ఎంఈవో శ్రీనివాస్

ఖమ్మం ఎడ్యుకేషన్, ఏప్రిల్ 19 : జిల్లా లోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఉదయం 7.50 నిమిషా లకే పాఠశాలలకు చేరుకున్నారు. కొన్ని పాఠ శాలల్లో సమయానికి పదిహేను నిమిషాల ముందుగానే వచ్చారు. శుక్రవారం 'నమస్తే తెలంగాణ'లో సమయపాలన పాటించని ఉపాధ్యా యులపై 'మేమొచ్చిందే టైం' శీర్షికన కథనం ప్రచు రితమైన విషయం తెలిసిందే. దీనిపై జిల్లా విద్యాశా ఖాధికారితోపాటు ఎంఈవోలు స్పందించారు. వీరి తోపాటు ఉపాధ్యాయ వర్గాల్లోనూ చర్చ జరిగింది. డీఈవో సోమశేఖర శర్మ పాఠశాలలను తనిఖీ చేయా లని ఎంఈవోలను ఆదేశించడంతోపాటు ఉపాధ్యా యుల సమయపాలనపై పర్యవేక్షణ ఉండాలని హెచ్ఎంలకు సూచించారు. నగరంతోపాటు పలు మండలాల్లో ఎంఈవోలు పాఠశాలలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ఏయే సమ యాల్లో పాఠశాలలకు వస్తున్నారు? సమ్మెటివ్ పరీ క్షలు ఎలా జరుగుతున్నాయి? అనే అంశాలపై ఆరా తీశారు. నగరంలోని నయాబజార్, ఇందిరానగర్ పాఠశాలలను అర్బన్ ఎంఈవో శ్రీనివాస్ తనిఖీ చేశారు.

# ఖమ్మంలో రెండో రోజు మరో నామినేషన్

## రిటర్నింగ్ అధికారికి నామపత్రాలు సమర్పించిన బీజేపీ అభ్యర్థి

ఖమ్మం ఆర్‌వో, కలెక్టర్‌కు నామినేషన్ పత్రాలు ఇస్తున్న బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు

మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్ సింగ్‌కు నామినేషన్ సెట్లను అందిస్తున్న కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్

మామిళ్లగూడెం, ఏప్రిల్ 19: ఖమ్మం లోక్‌సభ స్థానానికి రెండో రోజు శుక్రవారం మరో నామి నేషన్ దాఖలైంది. నామినేషన్ల స్వీకరణ ప్రక్రి యలో మొదటి రోజు గురువారం ఆదార్ పార్టీ నుంచి కుక్కల నాగయ్య అనే అభ్యర్థి ఒక నామి నేషన్ దాఖలు చేయగా.. రెండో రోజు శుక్రవారం బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు తన నామప త్రాలను రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వీపీ గౌత మ్‌కు ఆర్‌వో కార్యాలయంలో అందజేశారు. మొత్తంగా ఖమ్మం స్థానానికి రెండో రోజుల్లో రెండు నామినేషన్లు దాఖలయ్యాయి.

### కాంగ్రెస్ అభ్యర్థిగా బలరాంనాయక్ నామినేషన్..

మహబూబాబాద్, ఏప్రిల్ 19 : మహబూబా బాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ములుగు జిల్లా మదనపల్లికి చెందిన పోరిక బలరాంనాయక్ శుక్రవారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో నామినేషన్ రెండు సెట్లు దాఖలు చేశారు. మహ బూబా బాద్, డోర్నకల్, ఇల్లెందు, పినపాక ఎమ్మె ల్యేలు భూక్య మురళీనాయక్, జాటోత్ రాంచంద్రునాయక్, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీకాంత్‌రెడ్డి ఆయనతో ఉన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజక వర్గం మణుగూరుకు చెందిన స్వతంత్ర అభ్య ర్థిగా పాల్వంచ దుర్గ, వరంగల్ రూరల్ నర్సం పేట నియోజకవర్గం నెక్కొండ మండలం ముదిగొండకు చెందిన జాటోత్ రఘునాయక్ ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థిగా, నర్సంపేట అసెంబ్లీ నియోజకవర్గం ఇటుకాలపల్లి ఏనుగులతండాకు చెందిన బోడ అనిల్‌నాయక్ స్వతంత్ర అభ్య ర్థిగా ఒక్కో సెట్ చొప్పున నామినేషన్ మహ బూబాబాద్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్‌కు అందించారు. మొదటి రోజు మరిపెడ మండలం ఎడ్లర్ల గ్రామ పంచా యతీ గుర్రపుతండాకు చెందిన బానోత్ లింగ్యా నామినేషన్ దాఖలు చేశారు. రెండు రోజుల్లో మొత్తం ఐదుగురు నామినేషన్లను దాఖలు చేసి నట్లు కలెక్టర్, రిటర్నింగ్ అధికారి అద్వైత్‌కు మార్ వెల్లడించారు.

# మండుటెండ

### పది రోజులుగా 42 డిగ్రీలకు పైమాటే..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గరిష్ఠంగా 44.8 డిగ్రీలు
- అన్ని మండలాల్లో రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- ఏ పల్లె, పట్నం పరిశీలించినా 42 డిగ్రీలకు పైమాటే..
- ఉదయం పది దాటాక బయటి కొచ్చేందుకు జంకుతున్న జనం
- అత్యవసర పనులమీద వచ్చినా అల్లాడిపోతున్న వైనం
- ముమ్మందు రోజుల్లో వడదెబ్బలు తీవ్రమయ్యే ప్రమాదం

భద్రాద్రి కొత్తగూడెం, నమస్తే తెలంగాణ/కొత్తగూడెం అర్బన్, ఏప్రిల్ 19 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో ఎండలు దంచికొడుతున్నాయి. గడి చిన పది రోజులుగా ఏ గ్రామంలో పరి శీలించినా అత్యధిక ఉష్ణోగ్రతలు నమో దవుతున్నాయి. పల్లె, పట్నం అనే తేడా లేకుండా ఎక్కడ గమనించినా 42 డిగ్రీ లకు తక్కువగా నమోదు కావడం లేదు. కొత్తగూడెం, సుజాతనగర్ లాంటి మండలాలను పరిశీలిస్తే అత్య ధికంగా 44.8 డిగ్రీల సెల్సియస్ చొప్పున రికార్డు స్థాయిలో నమోదవు తోంది. ముమ్మం దు ఎండలు ఇంకాస్త ముదిరితే ఉష్ణోగ్రతలు ఇంకెన్ని డిగ్రీ లకు ఎగబాకుతాయోననే ఆందోళన వ్యక్తమవు తోంది.

### ఉదయం పది దాటితే ఉక్కిరిబిక్కిరే..

'వామ్మో ఇవేం ఎండలురా నాయనా.. మునుపెన్నడూ మచ్చుకైనా చూడలే దురా ఇంతటి ఎండలు..' అంటు న్నారు పల్లెల్లోని వృద్ధులు. ఉదయం పది గంటల సమయం దాటిందంటే చాలు.. వారు ఉక్కిరిబిక్కిరి అవుతు న్నారు. మధ్య వయస్కులు, మిగతా వారి పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా ఏమీ లేదు. ఉదయం పది దాటాక ఏదైనా పనిమీద బయటకు వెళ్లాలంటే జంకాల్సిన పరిస్థితి. అత్యవసరమై అడుగు బయటపెట్టినా అల్లాడిపోవడం అనివార్యమవుతుందంటే అతిశయో క్తిగా అనిపించడమే లేదు.

గతంలో ఎన్నడూ లేని విధంగా జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా పది రోజుల ఉష్ణోగ్రతలు గమనిస్తే ఎక్కడ కూడా 42 డిగ్రీలకు పైగానే నమోదవుతోంది. భద్రాద్రి జిల్లాలో అత్యధికంగా కొత్తగూడెం పట్టణం, సుజాతనగర్ మండ లంలో 44.8 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. భద్రాచలం, చుంచు పల్లి, చండ్రుగొండ మండలాల్లో 43 డిగ్రీల వరకు నమోదవుతోంది. మిగతా గ్రామాల్లో సైతం అంతక్రితం 40 డిగ్రీలకు పైగానే నమో దైంది. ఉదయం పది గంటలు దాటాక వినియోగదారుల తాకిడి తక్కువవుతోంది. దీంతో పట్టణాల్లోని దుకాణదారులు కూడా తమ షాపులకు వస్త్రాలతో ముసుగులు వేస్తున్నారు. అప్పటికే ఎండ వేడిమి పెరగడం ప్రారంభమవుతుండడంతో వారు కూడా షాపు ల్లోనే కూలర్లను, ఏసీలను ఏర్పాటు చేసుకొని అక్కడే సేదదీరుతు న్నారు. ఇక అత్యవసరమై బయటకు వచ్చిన వాళ్లు మాత్రం నిప్పులు చెరిగే ఎండలోనూ పనులు పూర్తిచేసుకుంటున్నారు. రోజు వారీ కూలి పనులు చేసుకొని జీవించే వారు కూడా ఉదయాన్నే 6 గంటలకు పనులకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి ఇళ్లకు చేరుకుంటున్నారు. ఈ క్రమంలో వారు ఒక వైపు ఎండతో, మరో వైపు దాహంతో అల్లాడిపోతున్నారు. ఈ క్రమంలో చల్లని నీళ్లను, శీతల పానీయాలను ఆశ్రయిస్తున్నారు. ఇక ఇటుక బట్టీల వంటి

అధిక వేడిమి ఉండే ప్రాంతాల్లో పనులు చేసే వలస కార్మికులు మాత్రం ఎండకు మగ్గిపోతున్నారు. నెత్తిన తెల్లని వస్త్రం కప్పుకున్నా వడగాడ్పులను అది తాళలేకపోతుంది. ఏప్రిల్ మూడో వారంలోనే ఎండలు ఇలా ఉంటే.. ఇక రానున్న నెల రోజుల్లో పరిస్థితి ఇంకెంత ఆందోళనకరంగా ఉంటుందోనంటూ ప్రజలు భయాందోళన చెందు తున్నారు. ఎండలు ఇలాగే కొనసాగితే వడదెబ్బలు మరింత పెరిగే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఎండలు పెరుగుతున్న వేళ ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలంటూ భద్రాద్రి కలెక్టర్ ప్రియాంక, జిల్లా వైద్యాధికారులు ఇటీవలే జిల్లా ప్రజలకు పలు సూచనలు చేశారు.